భూములు
# ~~షెడ్యూలు~~ కోల్పోతున్న గిరిజనులు

1. గిరిజన జనాభా అధికమైన గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతాలలో చేర్చాలి.

2. 70 చట్టం అమలుకు గట్టి ప్రయత్నాలు చేయాలి.

3. సెటిల్‌మెంట్ పట్టాలను రద్దుచేసే అధికారాలను జిల్లా కలెక్టర్లకు ఇస్తున్నట్లు వెంటనే ప్రకటించాలి.

భూముల బదలాయింపు నిషేధ చట్టాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చాలి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంఘం,
రంపచోడవరం.

1988

# తూర్పు గోదావరి జిల్లాలో ఏజన్సీ భూ భాగోతం

గిరిజన ప్రాంతంలోని గిరిజనేతరుల మధ్య భూముల విక్రయాలను నిషేధించిన 1/70 చట్టాన్ని రద్దుచేయాలని ముఖ్యమంత్రి చేసే ప్రయత్నాలపై ఇటీవల తీవ్రమైన ఆందోళన చెలరేగిన విషయం తెలిసినదే. గిరిజనేతరులు ఈ భూములను అక్రమ పద్ధతులలో సంపాదించారని ఏనాటికైనా ఈ భూములు మళ్ళీ గిరిజనులకే దక్కాలని గిరిజనుల వాదన.

గిరిజనేతరులు ఆక్రమించిన వివరాలను ఈవిధంగా వర్గీకరించవచ్చు:

ఈ భూములను :- 1) దూరప్రాంతాలలో ఉన్న గిరిజనుల పేరిట కొని బినామిగా తామే చేసుకొనే గిరిజనేతరులు.

2) గిరిజన స్త్రీలను ఉంచుకొని తమ పెట్టుబడితో భూములు కొనిపించిన గిరిజనేతరులు.

3) దొంగ ట్రైబల్ సర్టిఫికెట్లతో భూములు సంపాదించిన గిరిజనేతరులు.

4) మద్రాసు ప్రభుత్వం హయాంలోనే ఇజారాలుగా. ఇనాంలుగా భూమి సాగులోకి తేవడానికి పర్మిషన్ తెచ్చుకున్న గిరిజనేతరులు.

5) అడవులకు పట్టాలు తెచ్చుకొన్న గిరిజనేతరులు.

6) 1945-1952 మధ్య ఎస్టేట్‌లోని భూములు తమ స్వాధీనంలో ఉన్నట్లు దాఖలాలు చూపించి పట్టాలు సంపాదించిన గిరిజనేతరులు.

7) ఊళ్లో భూమిలేని గిరిజనులు వున్నప్పటికీ, "డి-ఫారమ్" పట్టాపొందిన గిరిజనేతరులు.

### 8) ముఠాగ్రామాలలో గిరిజనుల భూములకు సెటిల్‌మెంట్ పట్టా తెచ్చుకొన్నవారు.

1917లో వచ్చిన చట్టం, కలెక్టరు అనుమతిలేనిదే, గిరిజనులభూమి, గిరిజనేతరులు కొనరాదు అని నిర్దేశిస్తుంది. కలెక్టరు అనుమతిలేకుండా కొన్న పొలాలనుండి, ఎప్పటికప్పుడు గిరిజనేతరులను తొలగించే కార్యక్రమం, ఈ చట్టప్రకారం చేపట్టలేదు. దానికి వేరే యంత్రాంగం ఏర్పరచలేదు. కాని 1952 లో ఎస్టేట్లు రద్దుచేసినపుడు ఎనిమిది యేండ్లు వరసగా వ్యవసాయం చేసినవారికి అంటే 1945-52 వరకు పొలంలో ఉన్నవారికి పట్టాలివ్వవచ్చునని రైత్వారీ చట్టం వచ్చింది. ఇప్పుడు రెవిన్యూశాఖ దగ్గర ఉన్నరికార్డుల ప్రకారం ఎందరో గిరిజనులు 1917 నుండి 45 వరకు వ్యవసాయంచేసినట్లు దాఖలాలు ఉన్నాయి. కాని అవే భూములకు 1945-52 వరకు వ్యవసాయం చేసినట్లు గిరిజనేతరులు పన్ను రశీదులు చూపి పట్టాలు సంపాదించారు. భూమి చరిత్ర విచారించి పట్టాలివ్వాలని రైత్వారీచట్టం చెబుతుంది. భూమి బదలాయింపు క్రమబద్ధీకరణ చట్టం (ఎల్. టి. ఆర్) క్రింద ఏర్పాటైన కోర్టులలో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్-జిల్లా కలెక్టరు తమ రికార్డులనుబట్టి ఈ భూమి గిరిజనుడినుండి గిరిజనేతరుడికి ఎలా సంక్రమించిందో సెటిల్మెంట్ అధికారులు సరిగా విచారించకుండా పట్టాలు ఇచ్చారని తీర్పులిచ్చి- ఈ పట్టాదారులను తొలగిస్తుంటారు. కాని ప్రభుత్వంలోని ఒకశాఖ (సెటిల్మెంట్) చర్యను మరొకశాఖ (రెవిన్యూ) అక్రమం అని తీర్పు చెప్పడం సమంజసంగా లేదని, అక్రమం అని భావిస్తే సెటిల్మెంట్ పట్టాలు రద్దు చేయించిన తరువాతనే భూమినుండి తొలగించాలని హైకోర్టు ఘంటాపథంగా చెప్తున్నది. 1974లో 2/69 రైత్వారీ చట్టంప్రకారం ఈ పట్టాలిచ్చారు. ఇప్పుడు వీటిని రద్దుచేయించడం చాలా అసాధ్యం. దానికి బోలెడు తతంగం ఉంది. బోలెడు సమాచారం - పట్టాల నకళ్లు కావాలి, అవి రెవిన్యూశాఖ అధీనంలో లేవు. వాటికోసం మళ్ళీ సెటిల్మెంటు ఆఫీసులను ఆశ్రయిం

చాలి. వారికి పట్టానెంబర్లు, సెటిల్మెంటు కేసు నెంబర్లు వగైరాలన్నీ ఉదహరించి దరఖాస్తుచేయాలి.

తూర్పుగోదావరి ఏజెన్సీలో 124 రెవిన్యూగ్రామాలు, 404 ముఠా గ్రామాలు ఉండేవి. దేవీపట్నం మండలంలో 9 ఎస్టేట్లుండేవి.

ఎస్టేట్లలో భూమి తగాదాలన్నీ సెటిల్మెంటు పట్టాలకు సంబంధించినవే. అంగులూరు, ఇందుకూరిపేటలలో దేవుడుమాన్యాలు గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్నాయి. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ రంపచోడవరం ప్రచురించిన గిరిజన ఉపాధ్యాయ దీపికలో "మోహనపురం, దుచ్చర్తి ముఠాలలో గిరిజనేతరులు అప్పులుపెట్టి సబ్‌లీజ్ పేరు మీద ముఠాదారుల నుండి కౌలుకు తీసుకున్న భూములను గిరిజనేతరులు తస్కరించి ముఠాదారు గుమస్తాలతో లాలూచీ పెట్టుకొని, తప్పుడు శిస్తు రశీదులు సృష్టించి సెటిల్‌మెంటు అధికారులనుండి ఆ రశీదుల ఆధారముగా భూములకు సెటిల్‌మెంటు,పటాలు పొందడం జరిగింది. ఈ సమయంలో అనేకమంది గిరిజనులు వారికిగల భూమి హక్కును కాపాడుకొనుటకు వీలులేకుండా మోసగింప బడ్డారు" అని అధికారులు వ్రాశారు.

1959 లో వచ్చిన చట్టప్రకారం, ఏజెన్సీలో పొలాలు గిరిజనేతరులు కొనరాదు. వారిలో వారు క్రయవిక్రయాలు జరుపుకోవచ్చు. గిరిజనులు మాత్రం తమమధ్య క్రయ విక్రయాలు జరుపుకోవచ్చు. ఈ 1/59 చట్టం ప్రకారం గిరిజనేతరులు కలెక్టరు పర్మిషన్ లేకుండా కొన్న పొలాలను మళ్ళీ గిరిజనులకే అప్పగించేందుకు యంత్రాంగాన్ని ఏర్పరచింది మాత్రం 1970 తరువాత మాత్రమే.

1959 చట్టంతో ఏజెన్సీలో చాలా సంక్షోభం వచ్చింది. ఈ చట్టం ద్వారా లాభం పొందాలని కొందరు, ఈ చట్టం తమకు వర్తించకుండా కొందరు, చరిత్రనే తారుమారు చేశారు. జడ్డంగి, మోహనాపురం, దుచ్చెర్తి

ముఠాదారులు తాము గిరిజనులమైతే భూములు గిరిజనులకే అమ్మాలి కాబట్టి ఎక్కువ ధరకు గిరిజనేతరులకు అమ్ముకునే అవకాశం ఉండదని, తాము గిరిజనేతరులమని ప్రకటించుకున్నారు. దుచ్చెర్తి ముఠాదారు తాను గిరిజనుడిని కాదని కోర్టుద్వారా ప్రకటించుకున్నాడు. కాలక్రమేణ గిరిజనులమని చెప్పుకుంటే వచ్చే లాభాలు గమనించిన వీరు ఇప్పుడు మేము గిరిజనులమని కోర్టులో రివెన్యూవారితో పోరాడుతున్నారు.

ఇదివరకు అడ్డతీగల తాలూకాలోని (ప్రస్తుతం గంగవరం, అడ్డతీగల, వై. రామవరం, రాజఒమ్మంగి మండలాలు) రెవిన్యూ గ్రామాల్లో గ్రామాధికారులు (మునసబులు) దిగువవారు, వారు, తాము కొండకాపు తెగకు చెందిన గిరిజనులమని తమపై అధికారులైన రివెన్యూ వారినుండి కుల సర్టిఫికెట్టు సంపాదించుకొని, తాము గిరిజనులం కాబట్టి గిరిజనులనుండి తాము పొలాలు కొనుక్కోవడం సక్రమమేనని 1959 చట్టం ప్రకారం తమ పొలాలు పోకుండా జాగ్రత్తపడ్డారు. వీరు అడపా, మడకా, అనంత, పూతిక, కనిగిరి, బొడ్డు, తూము, కొంగర, మొదలైన కుటుంబాలవారు. వీరు కొండకాపులు కారు, దిగువకాపులేనని రివెన్యూశాఖ వీరి గిరిజన సర్టిఫికెట్లు రద్దుచేసింది. దీనిమీద ఈ కుటుంబాలవారు కోర్టులో పోరాడుతున్నారు. ఏజెన్సీలో వీరివి చాలా పెద్ద భూకమతాలు. వీరందరికి చుట్టరికాలు దిగువ కాపులతో మాత్రమే. రాజఒమ్మంగి మండలంలో ఈకుటుంబాలలో గిరిజనులుగా సర్టిఫికెట్లు పొందిన కొందరు, అత్యాశతో సర్టిఫికెట్లు పొందలేని తమ బంధువుల పొలాలు, వారు గిరిజనులు కానందున 1959 చట్టం ప్రకారం తమకు చెందాలని పిటీషన్లు పెట్టుకోవడం ప్రారంభించారు. దీనితో ఈ బంధువులు తమమీద పిటీషన్లు పెట్టిన వారి వంశవృక్షాలు కోర్టుకు దాఖలుచేస్తూ ఈ కుటుంబాల గుట్టు రట్టుచేశారు ఈ దొంగ సర్టిఫికెట్ దారుల్లో ఎదురులేని యోధుడుగా పేరుపొందిన అనంత చక్రరావుతో మండల ఎన్నికలలో పోటీచేసి, ఓడిపోయిన గిరిజనుడు, ఒక స్వచ్ఛంద

సంస్థ సహాయంతో అనంతచక్రరావు దొంగ సర్టిఫికెట్‌దారు అని. అతని ఎన్నిక చెల్లదు అని కోర్టులో సవాల్‌చేశారు. ఈకేసు గిరిజనుడికి అందు బాటులో లేకుండా చేయడానికి - సివిల్‌కోర్టుకు కేసు బదిలీ చేయవలసిందని. రెవెన్యూ అధికారులు తనమీద ద్వేషంతో ఉన్నారని, హైకోర్టులో అనంత చక్రరావు పెట్టుకొన్న పిటీషన్ సింగిల్‌జడ్జి అంగీకరించారు. కాని డివిజన్ బెంచ్ రంపచోడవరంలోనే విచారణ జరగాలని తీర్పుఇచ్చారు. ఈమధ్యలో నక్సలైట్లు అనంత చక్రరావును హత్యచేశారు. అది వేరేకథ. సబ్ డివిజనల్ మెజిస్ట్రేటు. (సబ్‌కలెక్టరు) అనంత చక్రరావు గిరిజనుడు కాదని తీర్పుచెప్పారు. చక్రరావువారసులు హైకోర్టుకు వెళ్లారు. గిరిజనేతరులు తమ మోసాలను కాచుకోడానికి లిటిగేషన్ పెంచి, కేసు గిరిజనుడికి, అతని సాక్షులకు, వాస్తవాలు రికార్డు అందుబాటులోగల స్థానిక న్యాయ స్థానాలకు, అందుబాటులో లేకుండా చేస్తారో ఈకేసు మచ్చుతునక.

రాజవొమ్మంగికి తూర్పునుండి వలసవచ్చిన తెలికులు (తెలగ) కులానికి చెందినవారు తాము ఆదిలాబాదు నుండి వలసవచ్చిన గిరిజనుల మన్ని గోండు తెగ్గి గిరిజనతెగకు చెందిన వారమని సర్టిఫికెట్లు సంపాదించి తాము గిరిజనుల నుండి పొలాలు కొనడం సక్రమం అని వాదించసాగారు.

ఇలా గిరిజనులుగా సర్టిఫికెటు పొందడం సాధ్యంకాని అగ్రవర్ణాల వారు, కలెక్టర్ పర్మిషన్ లేకుండా తాము గిరిజనులనుండి కొన్న పొలాలను 1959 చట్టం వచ్చాక, భయపడి మళ్ళీ గిరిజనులకే అమ్మారు. ఈ అమ్మకాలు కేవలం పేరుకు మాత్రమే. అవి బినామీలు. బినామీగా ఉన్న గిరిజనులు కొన్నివందల కిలోమీటర్ల దూరంలో ఉన్నారు. రాజ వొమ్మంగి మండలం శరభవరంలో. ఒక గిరిజనేతర రైతు, ఖమ్మంజిల్లా నత్తుపల్లి గ్రామానికి చెందిన గిరిజనుడికి పొలం అమ్మాడు. రంపచోడ వరం మండలం గెద్దాడ ముఠాదారుకు 150 కి.మీ. దూరాన రాజవొమ్మంగి

మండలంలోని అమ్మిరేకులలో బ్రహ్మాండమైన జీడిమామిడి తోట కొన్నాడు. రాజమండ్రిలో పెద్ద పెట్రోలుబంకుకు ఓనరు దీనికి బినామీ దారుడు, గంగవరంలోని గొరగుమ్మి గ్రామంలో గిరిజనుడు. రాజ వొమ్మంగి మండలం దాకరాయిలో (100 కి.మీ. దూరం) మాగాణిపొలాలు కొన్నారు. దేవీపట్నం మండలం చినభీంపల్లిలో గిరిజనేతరుడు రంపచోడ వరం మండలంలో మారుమూల ఉన్న మడిచెర్ల గిరిజనుడికి తన మామిడి తోటలు అమ్మారు. అంతేకాదు ఇలా 1959 చట్టం వచ్చినప్పుడు తబ్బిబ్బు పడి ఇలా అనేక మోశీలు చేసిన వారందరూ 1959 చట్టం ప్రకారం భూముల అప్పగింతకోసం వచ్చిన అధికారులకు, తామే ఎవరో ఒకరిచేత పిటీషన్ పెట్టించి విచారణ సమయంలో ఏవో సాక్ష్యాలు చూపించి భూములు తమవేనని అమ్మకాలు సక్రమమేనని, బినామీలేదని, తాము నిజమైన గిరిజనులమని సర్టిఫికెట్లు దాఖలుచేసి తీర్పులు తమకు అనుకూలంగా పొంది భూములు నిలబెట్టుకున్నారు.

రాజవొమ్మంగి మండలంలోని వాల్మీకులకు గిరిజన సర్టిఫికెట్లు ఇవ్వడానికి కలెక్టరు నిర్ణయించారు. అలాయిస్తే వారు పోగొట్టుకున్న భూములు అప్పగించమని అడుగుతారని, దానివల్ల గిరిజనేతరుల భూములు పోతాయని హైకోర్టులో రిట్ వేసి ఈ సర్టిఫికెట్ లిచ్చే కార్యక్రమాన్ని సస్పెండ్ చేయించారు గిరిజనేతరులు. వాల్మీకులనందరినీ మాలలుగా గిరి జనేతరులుగా ఈ దొంగ గిరిజనులు నిరూపించి వారికి న్యాయం జరుగ కుండా చేశారు.

రెవిన్యూవారు ఈ కేసులు పెట్టడంకూడా వారి రాగద్వేషాలబట్టి ఉంటుంది. ఇటీవల రాజవొమ్మంగిలో ఒక గిరిజనేతరుడి భూమి ప్రభుత్వం చట్టవిరుద్ధంగా అనుభవంలో ఉన్నట్లు గమనించి కేసునడిపి స్వాధీనం చేసు కున్నారు. అతడు రెవిన్యూ అధికారులు తనమీద ద్వేషంతో ఇలా చేశారని

ఏవో కథలల్లి ఒక కరపత్రంవేసి అల్లరికి దిగారు. వెంటనే అధికారులు అతవి అక్రమణలో ఉన్న పోరంబోకు భూమిమీద కూడా కేసు తగిలించారు. ఇలా ఎన్ని కేసులు వదిలిపెట్టారో ; కలెక్టరు ఇచ్చిన తీర్పుప్రకారం పొలాలు అప్పచెప్పటానికి సవా లక్ష సాకులు చెప్పి ఆలస్యంచేసి - గిరిజ నేతరుడు హైకోర్టునుండి స్టే తెచ్చుకునేదాకా కాలం గడుపుతారు అధికారులు. అంతేకాదు, హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కలెక్టరు తీర్పుప్రకారం గిరిజనుడికి అప్పగించిన భూమి మళ్ళీ గిరిజనేతరుడికి కట్టబెట్టడానికి మాత్రం పోలీసు బలగంతో తరలివస్తారు. అదే హైకోర్టు గిరిజనుడికి అనుకూలంగా ఉత్తర్వుఇస్తే అమలు పరచడానికి శాంతి భద్రతలకు భంగం కలుగుతుందని పై అధికారులకు నివేదికలు పంపుతుంటారు.

ఇందుకూరుపేటలో ఒక గిరిజనుడికి గిరిజనేతరుడికి మధ్య జరిగి. పొలం మారకం చెల్లదని కలెక్టరు తీర్పు ఇచ్చారు. దానిమీద గిరిజనేతరుడు హైకోర్టుకెళ్ళి పొలం గిరిజనుడికి అప్పగించగా స్టే తెచ్చాడు. ఆ తరువాత కోర్టు స్టే ఉత్తర్వులు రద్దుచేసింది. గిరిజనుడికి పొలం అప్పచెప్పాలి. కాని రెవిన్యూ అధికారులు ఆ పొలంలో కొంతభాగంలో కొంతమంది గిరిజనేతరులు ఇళ్లు కట్టుకున్నారు అని- వారిని తొలగిస్తే అల్లరికి దిగుతారని పై అధికారులకు నచ్చచెప్పి ఆ పొలం అప్పగించడం, కనీసం ఖాళీగా ఉన్న స్థలమన్నా అప్పగించడం శాశ్వతంగా వాయిదా వేశారు. ఆ గిరిజనుడిని, ఈ గిరిజనేతరులు గిరిజనుడు కాదని నిరూపించి ఒకసారి తీర్పు తమకు అనుకూలంగా పొందారు. కొత్త భోగట్టా ఆధారంగా అలా అతడిని గిరిజనుడని తెలుసుకొని కలెక్టరు అతనికి న్యాయం చేయబోతే దానికి పట్టిన ఖర్మ ఇది.

రంపచోడవరంలోని ఎర్రంరెడ్డి నగర్‌లో ఒక గిరిజనుడికి భూమి అప్పచెప్పారు. అప్పటికే చాలామంది ఆ స్థలంలో ఇళ్ళు కట్టుకొన్నారు.

ఆ గిరిజనుడు వాళ్ళను వీళ్ళను పట్టుకొని పోలీసువారి సాయంతో ఆభూమి, ఇంటి యజమానులకు అమ్మేసి గజానికి రు. 5/- చొప్పున బేరం కుదుర్చుకున్నాడు.

వాతంగిలో ఒక గిరిజనుడు-గిరిజనేతరస్త్రీ పొలంమీద కేసుపెట్టాడు ఆమె ఊళ్లో లేనందున ఆ పొలం తానే దున్నుకుంటున్నాడు. అది నువ్వు చేసుకోకూడదు. పంట ఆమె కిచ్చేయమని రెవిన్యూ అధికారులు, పోలీసులు నానాబాధలు పెడుతున్నారు. అదే అధికార్లు ఆ ఊళ్లో సర్వే నెంబర్లు మార్పు జరిగిందని ఒక గిరిజనుడికి పొలం అప్పగింతకు రెండు సంవత్సరాలుగా వాయిదావేస్తూ నెట్టుకొస్తున్నారు.

ఇలా భూముల అప్పగింత అంతా అధికారుల కార్యక్రమం. వారి చిత్తం- గిరిజనుడికి భాగ్యం. సూమోటో కేసులు పెట్టి తాము స్వాధీనం చేసుకున్న భూములనుకూడా అధికారులు గిరిజనులకు ఏళ్ళతరబడి పంచరు. వాటిల్లో గిరిజనేతరులే సాగుచేసుకుంటుంటారు. అధికార్లకు ఈ విషయం తెలియకపోదు. అలా తొలగించిన తరువాత కూడా తిరిగి గిరిజనేతరుడు భూమిలో ప్రవేశిస్తే ఒక సంవత్సరం శిక్షపడుతుంది. దీనికి కూడా భయ పడకుండా కేసుపెట్టుకోని చూద్దాం అని గిరిజనేతరులు భూములు వదలడం లేదు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూములైతే సరేసరి. అధికారులు ఆ భూములు పంచింది బహు స్వల్పం.

ఓగుపాలెం (రాజవొమ్మంగి మండలంలో) ఒక కొండరెడ్డి కోర్టుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి తన జీవితకాలమంతా తిరిగి పొలం పొందలేక పోయాడు. అతని కథ తెలంగాణా భూమిపోరాటంలో బందగీ కథను గుర్తుతెస్తుంది. బందగీ భూమిని సాధించుకొని బలి అయిపోయినాడు. ఆ గిరిజనునికి భూమి దక్కలేదు. కాని తను చెల్లాడు. ఈ కేసు హైకోర్టులో

ఉంది. అవతలివాడు గిరిజన సర్టిఫికెట్‌తో నెట్టుకొస్తున్నాడు. అసలు గిరిజనుడిని గిరిజనుడు కాదని బూకరిస్తున్నాడు.

గిరిజనులను ఉంచుకొని తమ పెట్టుబడితో, వారిపేరిట గిరిజనుల నుండి పొలాలు కొన్నవారు పట్టాలు తెచ్చుకున్నారు మరికొందరు- బినామిదార్లు. గిరిజన స్త్రీలు, వాళ్ళపిల్లలు వీళ్ళయిళ్ళలో వెట్టిచాకిరీ చేస్తుంటారు. ఈ పొలాలను దిగువ పెళ్లాం, కొడుకులు అనుభవిస్తారు. పై, రామవరం లోని దాలిపాడు, పెద ఉలెంపాడు గ్రామంలో ఒక కొండరెడ్డి స్త్రీని ఉంచుకొని వందలాది ఎకరాలు ఒక మహానుభావుడు సంపాదించాడు. పట్టా తెచ్చాడు. తానుకూడా కొండ కాపునేనని తరువాత సర్టిఫికెట్ సంపాదించుకొన్నాడు. రాజవొమ్మంగిలో సింగంపల్లిలో పొలాలను ఒక ఉపాధ్యాయుడు, గొరగుమ్మి (గంగవరం మండలం) కొండరెడ్డి స్త్రీపేరిట కొన్నాడు. ఉంచుకొని ఆస్తులు సంపాదించిన కేసులు సర్వే సర్వత్ర ఉన్నాయి. బినామి వ్యాపారులకు ఒక గొప్ప ఉదాహరణ :- మారేడుమిల్లిలోని కుట్రివాడకు చెందిన ఒక కొండరెడ్డి విశాఖపట్టణంలో పెద్ద గాస్‌కంపెనీకి యజమాని, ఒక పేరుమోసిన రాజమండ్రి కలపవ్యాపారి దీనికి బినామి. ఎవరన్నా విచారణకు వచ్చినపుడు ఇబ్బంది పడకుండా, ఆ కొండరెడ్డిని విశాఖపట్టణంలోనే మకాం పెట్టించాడు. కాని అతనికి వ్యాపారం ఏమీ తెలియదు.

ఇకపోతే మునసబులంతా గిరిజనులై పోతుంటే, కరణాలు కూడా తక్కువ తినలేదు. మద్రాసు సంయుక్త రాష్ట్రింలో ఒక పదవిని కూడా వెలగబెట్టిన ఒక కరణంగారు వాతంగి గ్రామంలో (రాజవొమ్మంగి మండలం) కొంతమంది గొంటువానిపాలెం గ్రామం వారికి డి. ఫారమ్ పట్టాలిప్పించి ఆ పట్టాలు తను కొనుక్కున్నాడు. సహకారసంఘాలలో (1940)లో అప్పులు పడిన గిరిజనుల పొలాలు ప్రభుత్వం వేలంలో ఆయనపరం అయినాయి. బినామీగా కొన్ని పొలాలు ఉన్నాయి. ఒక తాలూకా సహకార

సంఘానికి ఈయన అధ్యక్షుడు. కోనలోవ, ఎల్లవరం కరణాలు కూడా పెద్ద భూస్వాములే.

అడ్డతీగల దిగువన, రాజవొమ్మంగి మండలం (జడ్డంగి- అలిగేరు ముఠా తప్ప) దేవీపట్నంలో చిన భీంపల్లి వగైరా ప్రభుత్వ గ్రామాలు. వీటికి మునసబు, కరణాలుంటారు. వీటికి సర్వే 1902 లో తరువాత 1932 లో జరిగింది. ఎస్టేట్లు ముఠాలు రద్దుచేసిన తరువాత 2/69 రైత్వారీ చట్టం ప్రకారం 1972 లో వీటి సర్వే జరిగింది. ముఖాసాలను ఇంకా రద్దుచేయ లేదు. రాష్ట్రపతి ఆమోదం పొందవలసిఉన్న బిల్లులలో ఈ ముఖాసాల రద్దుకూడా ఒకటి అని వింటున్నాము. సిరిగిందలపాడు, వాడపల్లి, నెల్లి పూడి, చిన్నంపాలెం, కురంగొంది ముఖాసాల గ్రామాలు. దీంట్లో రైతు లకు ఇప్పటికీ పట్టాలులేవు. అప్పులు పుట్టవు.

రెవిన్యూ గ్రామాలలో 1932 తరువాత జరిగిన అమ్మకాలలో అవక తవకలు- అంటే కలెక్టరు అనుమతి లేకుండా కొన్న గిరిజన భూములు వాటిని కవర్ చేసుకోడానికి చేసిన బినామీలు- సంపాదించిన దొంగ సర్టి ఫికెట్లు సమస్యకాగా- ముఠా ఎస్టేటు గ్రామాల్లో 1972 రైత్వారీ సెటిల్ మెంటు పట్టాలది అసలు సమస్య.

1959 చట్టాన్ని అమలు పరచడానికి కావలసిన యంత్రాంగం, నిబం ధనలు 1970లో ఏర్పడినపుడు ఈ అధికారులు (స్పెషల్ డిప్యూటీ కలె క్టరు, ఎల్. టి. ఆర్. కలెక్టరు) తీర్పులతో సంబంధంలేకుండా ఒకపక్కన 2/69 రైత్వారీ చట్టంప్రకారం ముఠాలలో ఎస్టేట్లలో సర్వే సెటిల్మెంటు చకచకా జరిగిపోయాయి. నిజానికి ఎల్. టి. ఆర్. విచారణ అయిపోయిన తరువాత సెటిల్మెంటు విచారణ, పట్టాల పంపకం జరగాలి. కాని ఇప్పుడు కలెక్టరు తీర్పు ఇచ్చారని గిరిజనులు, పట్టాలున్నాయని గిరిజనేతరులు, పొలాల్లో కోర్టుల్లో ఘర్షణ పడుతున్నారు.

సెటిల్మెంటు కథ ఇలాఉంటే డి. నమూనా పట్టాలు సుమారు 3 వేల ఎకరాలకు గిరిజనేతరుల చేతిలో ఉన్నాయి. ఈ పట్టాదారులు అగ్రవర్ణాల వారు. సంపన్నులు. వీరిలో చాలామంది ఇప్పటికీ ఆ పొలాల్లో సేద్యం చేయలేరు. ఊళ్లో భూమిలేని గిరిజనులుండగా వారిని వదిలేసి వీరికి పట్టాలు ఎలా ఇచ్చారనేది సమాధానం దొరకని ప్రశ్న. ఈ పట్టాలను సబ్‌కలెక్టరు స్థాయిలో రద్దుచేయవచ్చు. ఆ ప్రయత్నాలు ప్రారంభించగానే జట్లుజట్లుగా గిరిజనేతరులు హైకోర్టుకెళ్ళి స్టేలు తెచ్చుకున్నారు.

అధికారులు ఇచ్చారు. మేం తీసుకున్నాం. తప్పంతా అధికారులదే వారిమీద చర్య తీసుకోండి అని ఈ గిరిజనేతరులు వాదిస్తుంటారు. కాని తాము బీదవాళ్ళమనో, గిరిజనులమనో తప్పుడు డిక్లరేషన్‌లు. సాక్ష్యాలు దాఖలు చేయబట్టిగదా అధికారులను నమ్మించి పట్టాలు, సర్టిఫికెట్లు సంపాదించుకోగలిగారు. ఆమాట వదిలేసి అదంతా అధికారులు చూచుకోవాలి అని వితండవాదనకు వీరు దిగుతుంటారు.

ఇంత భారీఎత్తున గిరిజనేతరులు భూములు చక్కబెట్టుకోవడమనేది పై ఎత్తున రాజకీయనాయకుల అండదండలు లేకపోతే జరుగదు. ప్రత్తిపాడు, పిఠాపురం, రాయవరంలో ఉండి రాజకీయ చక్రాలుతిప్పిన రాష్ట్రస్థాయి నాయకుల కనుసన్నలలోనే ఇవి జరిగాయి. వారి అనుజ్ఞతోనే స్థానిక ముఠాదార్లను బుట్టలో వేసుకొని, సారాకంట్రాక్టర్లు ఏజెన్సీని కొల్లగొట్టారు. కలప వ్యాపారులు అడవిని దోచారు. ఈ నాయకులు అడవులలో విడుదులు నిర్మించుకొని, సమితి, జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికలలో ఓటువేయవలసిన సభ్యులకు వేటమాంసాలు పెట్టి గిరిజన స్త్రీలను తార్చి విందులు చేసేవారు. అంతేకాక నరసంచారంలేని మారుమూల అడవులలో వేలాది ఎకరాలకు ఎక్కడెక్కడివారి పేరనో పట్టాలు సంపాదించుకున్నారు. పెద్దాపురం సెటిల్మెంటు ఆఫీసరు వీరికి మంచి అండగా దొరికాడు. చింతలపూడి-

జంగాలతోట- పెరికవలస- పుట్టగండి- కోట మొదలైన గ్రామాల్లో ఈ పెద్దలు తమ పేరిట, కుదరకపోతే- గిరిజనులపేర చిన్నచిన్న షావుకార్లు, చిల్లరదేవుళ్ల ఫారెస్ట్ పట్టాలు సంపాదించారు. ఇటువంటి అడవులు 1700 హెక్టార్లు ఉన్నాయని రెవిన్యూవారి అంచనా. ఈ పట్టాలు రద్దుచేయించ డానికి ఫారెస్టు డిపార్టుమెంటు అసహాయంగా పోరాటం ప్రారంభించారు. ఇప్పుడు రెవిన్యూవారు కూడా ఆ పోరాటానికి మద్దతు ఇస్తున్నారు.

పెద్దాపురం, రాజమండ్రి సెటిల్మెంటు ఆఫీసర్లు దట్టమైన అడవులకు కొండలతో నిండిన భూములకు పట్టాలిచ్చారని- అవి రిజర్వు ఫారెస్టు పక్కనే ఉన్నాయని- అటవీశాఖ వత్తిడి తెచ్చింది. దానిమీద జి. వో. యం. ఎస్. 832 ఫారెస్టు అండ్ రూరల్ డెవలప్మెంటు డిపార్టుమెంటు ద్వారా ది 8–11–1977 న విచారణకు ఉత్తర్వులిచ్చారు. విచారణ నాట కీయంగా జరిగింది. దీన్ని ఆధారంగా పట్టాలు రద్దుకాలేదు. పెరికవలసలో అడవి నరుక్కోవడానికి పట్టాదార్లు కోర్టు అర్డర్లు గుప్పిస్తున్నప్పుడు కమీష నర్ సర్వే సెటిల్మెంటు స్వయంగా వచ్చిచూసి పట్టా రద్దుచేశారు. ఆయన వచ్చేసరికే పట్టావార్లు కోర్టు ఉత్తర్వులతో అడవులు నరికేసి కలప తరలిం చారు. ఈ కలప 21 లక్షల రూపాయలు విలువగట్టి ఆ సొమ్మును ప్రభు త్వానికి ముట్టవలసిందిగా ఉత్తర్వులిచ్చారు. నిజానికి ఆ కలప 21 కోట్ల రూపాయలు ఉంటుంది. చింతలపూడిలో ఇచ్చిన ఈ పట్టాలు సక్రమం అని ఇంకో కమీషనర్ తీర్పు. కొంత అడవినరికారు. మిగిలిన అడవిని నరక బోతుండగా అటవీశాఖ, స్వచ్ఛంద సంస్థలు కోర్టు ఉత్తర్వులద్వారా తాత్కా లికంగా అడ్డుకోగలిగారు. ఇంతలో అప్పటి జిల్లాకలెక్టరు శ్రీ యం. వి. పి. సి. శాస్త్రిగారి చొరవవల్ల పట్టా అడవులలో చెట్లునరికే నిబంధనలు రాష్ట్రప్రభుత్వం మార్చింది. పట్టా వ్యాపారులందరూ ఆ ఉత్తర్వులు తమ ప్రాథమిక హక్కులకు భంగం అంటూ కోర్టులలో సవాల్ చేశారు. కేసు

వేదు స్తున్నది. ఈ ఫారెస్టు పట్టాలు గిరిజనులకు సంబంధించినవి మాత్రమే రద్దవుతున్నాయి. వందల ఎకరాలుగల గిరిజనేతర పట్టాలు రద్దుకావడం లేదు.

ఇవీ స్థూలంగా భూముల, కేసుల, కోర్టుల అంతులేని కథలు. గిరిజనులకు తమ తండ్రులు భూమిపోగొట్టుకొన్న వాస్తవాలు, గిరిజనేతరులు ఎంతకొన్నారో ఎంత ఆక్రమించారో వివరంగానే చెపుతారు. ఎవరో ఒకరు, ఇద్దరుతప్ప వారిదగ్గర ఏకాగితాలు లేవు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగాని, కలెక్టరుగాని ఇచ్చిన జడ్జిమెంట్లు ఇంగ్లీసులో ఉంటాయి. ఆ కోర్టుభాష సామాన్యులకు అర్థంకాదు. అది అర్థంచేసుకోవాలన్నా, కనీసం కేసు పెట్టుకోవాలన్నా అతడు మళ్ళీ గిరిజనేతరుడినే ఆశ్రయించాలి. గిరిజనేతరులు గిరిజనుడి కాగితాలు కాజేస్తారు. కదలకుండా తొక్కిపెట్టేస్తారు. వారికి వాయిదా వర్తమానం అందకుండా చేస్తారు. సాక్ష్యంను కొనేస్తారు. ఒకవేళ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకాని, కలెక్టరుగాని గిరిజనులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ, తాము హైకోర్టునుండి స్టే ఆర్డరు తెచ్చుకొనేదాకా భూమి గిరిజనుడికి అప్పగించకుండా రెవిన్యూ సిబ్బందికి లంచమిచ్చి కాలం గడుపుతారు.

దీంట్లో గిరిజనేతరులు ఎటువంటి కొత్తమార్గాలు కనిపెడతారో అర్థం కావడానికి దేవీపట్నం మండలం దండంగి గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటన చక్కని ఉదాహరణ :- కలెక్టరు భూమినుండి గిరిజనేతరుడిని తొలగించి- గిరిజనుడికి అప్పగించమని తీర్పు ఇచ్చారు. భూమి అప్పజెప్ప లేదు. ఆ తీర్పు కాగితాలు పట్టుకొని గిరిజనుడు ఒక స్వచ్ఛంద సంస్థ ఆఫీసుకు వచ్చాడు. వారు ఆతీర్పు అమలు జరగనందుకు ఆశ్చర్యపోయి- సబ్ కలెక్టరు దగ్గరకు వెళ్ళమని సలహాయిచ్చారు. ఆయన వెంటనే భూమి అప్ప గించమని యం. ఆర్. ఓ. కు వ్రాశారు. ఈలోగా గిరిజనేతరులు, గిరిజను

లకు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు భూమి అప్పగించడానికి గ్రామానికి పోతే గిరిజనేతరులు ఆయనను భూమి అప్పగించకుండా ఆయనమీద దౌర్జన్యంచేసి తరిమేశారు. ఆయన పోలీసు కంప్లయింటు ఇచ్చారు. అరెస్టుచేసి బెయిలు మీద విడిచిపెట్టారు. ఈ వ్యవధిలో హైకోర్టుకు వెళ్ళి గిరిజనేతరుడు స్టే తెచ్చుకొన్నాడు. గిరిజనేతరులు ఎన్ని ఎత్తులు వేస్తారో ఎలా పంతం నెగ్గించుకుంటారో ఇదో ఉదాహరణ. దీనికోసం ఎంతడబ్బు తగలేస్తారో కూడా ఊహించుకోవచ్చు. మిర్చి, పొగాకుపండే పొలాలు అవి. అందుకని ఎంతఖర్చు అయినా ఫరవాలేదు, ఒక్కసంటలో సంపాదించుకోవచ్చు. పై పెచ్చు ఇంతకాలం చేసిన పొలాన్ని వదులుకోవడం పరువు తక్కువ. పోలీసు స్టేషన్‌కు పిలిపించి పొలంజోలికి పోవద్దని దండంగి వాళ్ళను చితక దన్నించారు. గిరిజనులు పోలీసు దర్బారుకు వెళ్లి యస్. పి. కి మొరపెట్టుకున్నారు. యస్. పి. పోలీసులను మందలించారు.

ఖర్చుపెట్టడంతో గిరిజనుడుకూడా తక్కువ తినలేదు. నిజానికి గిరిజనుడికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వ ప్లీడర్ సాయం చేస్తాడు. రికార్డులుకూడా కలెక్టర్ దగ్గరే ఉంటాయి. కాబట్టి ప్లీడరు కొత్తగా వాదించి కొత్తగా నిరూపించేదేమీ ఉండదు. ఇప్పుడు మాత్రం కలెక్టరు కూడా, గిరిజనుడికి అనుకూలమైన కేసులోనే తీర్పులు ప్రకటిస్తున్నారు. ఇదివరకు గిరిజనులు ఈ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కోర్టులో, కలెక్టరు కోర్టులో కూడా ప్లీడరును పెట్టుకునేవారు. ఎంతఫీజు ఇవ్వాలో తెలియదు కాబట్టి చాలా ఎక్కువ మొత్తం ఇచ్చుకునేవారు. ఖర్చు పెట్టకపోతే కష్టపడి సాధించామన్న తృప్తి ఉండదు. ఈ భావాన్ని దళారులు బాగా సొమ్ముచేసుకుంటారు. ఈవిధంగా గిరిజనుడు ఇంకా ఋణగ్రస్తుడై పోతున్నాడు. ఉన్న భూములు కౌలుకిచ్చుకోవడం. కూలి నాలి డబ్బులు కోర్టుమొహాన పెట్టడంతో విసిగిపోయారు. కాకినాడలో కలెక్టరు

కోర్టువరకు ప్లీడరును పెట్టి పోరాడినప్పటికీ హైకోర్టు స్టే అంటారు. దానితో ఇంత ప్రయత్నం వృధా. స్టే అంటే చాలు (అది వచ్చిన రాకపోయిన) గిరిజనుడి కాళ్ళు చల్లబడతాయి.

సెటిల్మెంటు పట్టాల మోసాలు తీరులు వేరువేరుగా చాలా చమత్కారంగా ఉంటాయి. కోటికేసవరం భూస్వామి ఒకరు 1955 లో పోతుకొండలో ముగ్గురు గిరిజనుల దగ్గర మూడుఎకరాల పొలం కొన్నాడు. సన్నకారు గిరిజనుల భూములుకొనడానికి కలెక్టరు గిరిజనేతరులకు పర్మిషన్ ఇవ్వరు. అందువల్ల సమీపగ్రామం దేవారంలో పెద్ద గిరిజన భూస్వామి. తుపాకీ వేటలో తన మిత్రుడు అయిన గిరిజనుడిపేర బినామిగా ఈపొలాలు కొన్నాడు. తరువాత ఈ గిరిజనుడు తాను కోటికేసవరం భూస్వామికి అప్పపడి పోయానని దాన్ని తీర్చడానికి పోతుకొండలో భూమి అమ్ముకుంటామని కలెక్టరు పర్మిషన్ కోరాడు. ఏమి మోళీ జరిగిందోకాని ఈ గిరిజనుడు కొన్నది మూడుఎకరాలు కలెక్టరు పర్మిషన్ ఇచ్చింది పాతిక (25) ఎకరాలకు. ఇంకా విచిత్రం 2/69 రైత్వారీ చట్టం ప్రకారం సెటిల్మెంటులో ఇదే పొలానికి 55 ఎకరాలకు 1974 లో పట్టా ఇచ్చారు. రెవిన్యూ లెక్కల ప్రకారం 1969 లో కూడా గిరిజనులే ఈ భూమిలో వున్నారు. కాని హైకోర్టు పట్టాదారును తొంగి చవద్దని స్టే ఇచ్చింది. స్పెషల్ డిప్యూటి కలెక్టరు ఈ అక్రమాలన్నీ వివరిస్తూ తీర్పుఇచ్చి హైకోర్టులో ఇదే విధంగా తనవాదాన్ని విన్నవించారు. హైకోర్టు గిరిజనేతరుడికి అనుకూలంగా తీర్పు ఇస్తూ పట్టాల రద్దుకోసం డైరెక్టరు సెటిల్మెంటుకు ఒక నెలలోగా దరఖాస్తు చేసుకోమని ఉచిత సలహా ఇచ్చింది.

మద్దిగడ్డ రిజర్వాయర్ (అడ్డతీగల మండలం కింద, బందకొండ గిరిజన రైతుల పొలాలు మునిగిపోయాయి కాని ఈ భూములకు పట్టాలు గిరిజనేతరులకు వచ్చాయి. అవి దాఖలుచేసి వారు భారీగా పరిహారాలు సంపాదించుకున్నారు.

చిన్నారిగంటి (దేవీపట్నం మండలం) యినామా? ఎస్టేటుయినామా? అనేది తేలే సమస్యగా కనిపించడం లేదు. ఇది పోలవరం ఎస్టేటులోనిది ఇది ఎస్టేటు ఇనాం అయితే రైతులకే సర్వహక్కులు. ఇనాం అయితే మూడింట రెండువంతుల హక్కులు ఇనాం దారులవే. ఇనాం తనకు మంజూరు చేసినట్లు ఫర్మానా ఏదీ ఇనాం దారు దగ్గరలేదు. ఇది ఎస్టేటు ఇనాం అని చెప్పడానికి కూడా ప్రభుత్వందగ్గర ఆధారాలు లేవు. ఇనాం గూర్చిన తరువాత కోర్టుతీర్పుల్లో ఇనాం అని ఉన్నట్లు ఇనాం దారు వాదన. కాని ఇదే జమిందారు గిరిజనులకు ఇచ్చిన పట్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఇనాం కాదు అ టుంది ప్రభుత్వం. ఆ పట్టాల సరిహద్దులు నా యినాం లోవి కావు అంటాడు ఇనాం దారు. తగవు హైకోర్టుకు తరలింది.

అసలు కాలగర్భంలో కలిసిపోయిన ఈకేసు ఎలా వెలుగులోకి వచ్చిందో అదో కథ. 1969 లో గిరిజన రైతులు తమ ఇనాంలోకి ప్రవేశించ కుండా రాజమండ్రి సబ్‌కలెక్టరు దగ్గర ఇంజక్షన్ ఉత్తర్వులు ఇనాందారు పొందాడు. అంతే ఆ తరువాత ఆ కేసునెవరూ పట్టించుకోలేదు. రంపచోడ వరం సబ్‌కలెక్టరు 1988 లో ఈగ్రామం సందర్శించినపుడు రైతులు తమ దీనగాథ వినిపించారు. అపుడు రికార్డు వెతికించి కాగితాలు వెలికితీసి ఇంజ క్షన్ ఉత్తర్వులు రద్దుచేశారు. ఇనాందారు హైకోర్టుకు వెళ్ళాడు.

రంపచోడవరం ప్రక్కనే బందమామిడిలో 200 ఎకరాలు సాగు చేసుకోవడానికి ఒక గిరిజనేతర రైతుకు మద్రాసు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. దాన్ని ఆయన కౌలుకిచ్చుకున్నాడు కూడా. సెటిల్మెంటు వారు పట్టా ఇవ్వలేదు. ప్రభుత్వం అతన్ని తొలగించబోతే భూమి నాదేనని గిరి జనేతరుడు కోర్టుకెళ్లాడు. 15 యేళ్ళ తరువాత గిరిజనేతరుడిదే భూమి అని కోర్టు తీర్పుఇచ్చింది. ఆ గిరిజనులను భూమినుండి వెళ్ళగొట్టటానికి - గిరి జనేతరుడు ఇప్పటికే చాలామంది కౌలుదారులను దింపాడు గిరిజనేతరుడు.

ఇజారా కొన్ని సేవలు అందించడానికి ఇచ్చిన భూమి. ఈ భూమి అమ్మకోడానికి కౌలుకు ఇవ్వడానికి వీలులేదు. గంగవరం మండలంలో దామర్లేవపురం ఇజారా దారులు ఈ భూములు ఖండఖండాలుగా తెగనమ్మి పారేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారిని భూమినుండి తొలగించారు. ఇజారా దార్లు హైకోర్టు కెళ్ళారు.

ఇలా రాజవొమ్మంగి మండలం రాజులు తమ పొలాలను గిరిజనుల పేరిట బినామీగా పెట్టారు. కాపులు కొండకాపులుగా తయారయ్యారు. అడ్డతీగల, వై. రామవరం మండలంలో మరో ఆకు ఎక్కువ చదివిన ఈ దొంగ సర్టిఫికెటుదార్లు భూదాహాన్ని, స్త్రీ దాహాన్ని రెంటిని తీర్చుకోగలుగుతున్నారు. అడ్డతీగల మండలంలో 99 గ్రామాలలో 28 రెవిన్యూ గ్రామాలు. వీటి మునసబు కరణాల ప్రతాపం ఎటువంటిదంటే, అడ్డతీగలకు సమితికి మకుటంలేని మహారాజునవి విగ్రవీగి హతుడైన నాయకుడు, ఒక కొండ కమ్మరి భార్యను సొంతంచేసుకొని ఆమెపేరిట చేనుపాకలు గ్రామంలో పట్టాలు సంపాదించాడు. అభర్త ఎవడో జోగయ్య వీధులుపట్టి తిరుగుతున్నాడు. తన భార్యపేరిట పొలాలు తనకు వస్తాయా అని ఆరా తీస్తుంటాడు. ఈ నాయకుడి రాజకీయ. నైతిక గురువు పిఠాపురం సమితి మాజీ అధ్యక్షుడు, చింతలపూడిలో చాలా పట్టాలకు పవర్ ఆఫ్ అటార్నీ. అడ్డతీగల మండలంలో సారా వ్యాపారానికి పెట్టుబడిదారు. వగైరా వగైరా. దుచ్చెర్తిలో ఒక కొండరెడ్డి చిన్నదాన్ని ఏలుకుంటున్నాడు. దాసిపేరిట భూములు పుట్ర. వ్యాపారాలు వర్ధిల్లుతున్నాయి.

మన అడ్డతీగల కథానాయకుడు బతికున్న రోజుల్లోనే ఒక సొట్ట బ్బాయి అనే గిరిజనుడి పేరిట వ్రాసిన సీలింగ్ (మిగిలిన) భూమిపట్టా ఆ గిరిజనుడికే ఇచ్చి అంతులేని దాతృత్వం ప్రదర్శించాడట. ఇంకా ఎన్ని పట్టాలు ఎవరెవరిపేర ఇనప్పెట్టెలో ఉన్నాయో.

కోనలోవలో ఆదెమ్మ అనే ఒక కొండకమ్మరి నుంచుతున్న ఆ అసామి ఈమధ్యనే చచ్చిపోయాడు. ఇపుడు ఆదెమ్మ ఆమెకొడుకులు/భర్త-తండ్రి ఆస్థిలో తమకు వాటా వస్తుందా అని విచారణ చేస్తున్నారు.

అడ్డతీగలలోనే లాండ్‌లార్డునని బోర్డు కట్టుకున్న ఒక "కృష్ణ" పరమాత్మ గిరిజన జనానికి చేనుపాకలలో, చవిటిదిబ్బలలో అంతఃపురాలు, కమతాలు ఉన్నాయి. అడ్డతీగలలో కొండకాపు కాదని ప్రభుత్వం ప్రకటించగా, స్టే తెచ్చుకొని పదవిలో కొనసాగుతున్నాడు ఒక మహానుభావుడు. విచిత్రమేమిటంటే వీరంతా గిరిజనులు కాదని నిరూపించగలిగినా వీరి భూమిపట్టాలు రద్దుచేయడం కుదరదు. పైగా 1/70 చట్టం రద్దుద్వారా గిరిజనేతరులు పొలాలు అమ్ముకునే అవకాశం లభిస్తే వీరు గిరిజనేతరులం కాబట్టి పొలాలు అమ్ముకుంటాం అని అవిధంగా లాభంపొందుతారు. గిరిజనులే అయితే పదవులు అభివృద్ధిపథకాలు కైవసం చేసుకొంటారు. గిరిజనులైనా, గిరిజనేతరులైనా వీరి "రాచకేళికి" మాత్రం ఎటువంటి అడ్డంకి ఉండబోదు.

ప్రత్తిపాడులో ఉండే ఒక వాల్మీకి కాకినాడ అలంకార్ హోటల్ దొరగారికి బినామి. దాలిపాడు, గుమ్మిడిపాలెం, బూరుగుపాలెంలో పొలాలు గిరిజనేతరులకు కౌలుకిచ్చారు. పెద్దాపురం ప్లీడరు ఒకాయన, పెదవులెంపాడులో కొండరెడ్డి చిన్నదాన్ని ఉంచుకున్న కొండకాపుకు. ఏదో దగ్గర చుట్టంకూడా. ఆయనకు ఉలెంపాడులో పటాలు పొలాలు ఉన్నాయి. నాలుగు రోజులు వ్యాపారంచేసి మద్రాసుకు మకాం సర్దేసుకున్నప్పటికీ, మోహనాపురం - కోట బులోజుపాలెం, కె. ఎర్రకొండలలో 300 ఎకరాలకు పట్టాలు సంపాదించి సర్వే. మామిడి తోటలు వేయించుకున్న ఒక గొండరు ఎక్కడో తిరుచినాపల్లిలో ఉండి ఈ తోటల వ్యాపారాలు చక్కబెట్టుకుంటున్నాడు.

ఏదో ఉద్యోగం పోగొట్టుకుని మన్యంచేరిన విష్ణుమూర్తికి గొడుగు రాయి, చపటిదిబ్బలు, దేవరమడుగులలో పట్టాభూములున్నాయి. ఈయన నది పెద్దాపురం దగ్గర కొత్తూరు. ప్రస్తుతం విశాఖపట్టణం మకాం ఎత్తేశాడు.

జంగాలతోట రాజకీయ నాయకుల తాబేదారు, కుక్కల రాజాకూడా ఒక కొండదాన్ని ఉంచుకుని పట్టాలు సంపాదించాడు.

ధాన్యంపాలెం, కోట - జల్లూరు - పెదమునకనగడ్డ - తుంగమడు గుల అంతా ఒకే కుటుంబాలకు వందలాది ఎకరాలకు పట్టాలున్నాయి.

1959 లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా ఉన్న శ్రీ మలయప్పన్‌ను గిరిజనాభివృద్ధికి ఒక ప్రణాళిక సమర్పించమని ప్రభుత్వం కోరింది. వారి సూచనల మేరకు అధికసంఖ్యలో గిరిజనులకు, కొద్దిమంది హరిజనులకు అమినాబాద్ కాలనీ (రాజవొమ్మంగి మండలం) లో అడవి నరికించి ఒక సహకారసంఘం ఏర్పరచి వెయ్యి ఎకరాల భూమి కేటాయించారు. సాగుకోసం చెరువు తవ్వించారు. ఈనాడు ఈ వెయ్యి ఎకరాలలో ఒక్క ఎకరం గిరిజనులకింద లేదు. భూములు వదిలేసిన కొందరు గిరిజనులు, భూములు సాగుచేసుకోడానికి తగినంత పెట్టుబడి తమ దగ్గరలేక భూములు కౌలుకిచ్చుకున్నామని- ఆనాటినుండి గిరిజ నేతరులు ఆ భూముల్లో తిష్టవేశారని అంటున్నారు. సహకార శాఖదగ్గర ఈసంఘం తాలూకు రికార్డు దొరకడంలేదు.

అధిక సంఖ్యలో పొలం ఆక్రమించుకున్న, గిరిజనులను కాని, గిరిజనేరులను కాని తొలగించడం కొంత అలజడికి దారితీస్తుంది. నెమ్మదిగా చేరి నయానో భయానో భూమి ఆక్రమించి కాలక్రమేణ ఈ అలజడిని

పట్టుకొని భూములను గిరిజనేతరులు మాత్రమే స్వాధీనంలో ఉంచుకుంటు న్నారు. గిరిజనుడు నీరసించి పొలం వదిలేస్తున్నాడు.

ఇదే మలయప్పన్ సూచనల ప్రకారం మారేడుమిల్లి మండలంలోని కుందాడ గ్రామంలో కూడా అడవి నరకించి గిరిజనులకు పట్టాలిచ్చారు. కాంట్రాక్టర్లు అడవి నరుక్కొని బాగుపడ్డారు. గిరిజనులు ఒకటి రెండేళ్ల తరువాత వ్యవసాయం మానేశారు. అదృష్టవశాత్తు ఈ భూములను మాత్రం ఇంత లోపలి కొండలలోకి వచ్చి ఏ గిరిజనేతరుడు ఆక్రమించు కోలేదు.

గొరగుమ్మి గ్రామం బినామి గిరిజనులకు పెట్టింది పేరు. అడ్డతీగల తాలూకాలో రెవిన్యూ ఇన్‌స్పెక్టరుగా పనిచేసి తరువాత గండేపల్లి యం. ఆర్. ఓ. గా చేస్తూ సస్పెండ్ అయిన సత్యనారాయణ ఆయనకు తగ్గ వాడే వెంకట్రాజు అనే తహశీల్దారు. అయినవాళ్ళకు, కానివాళ్ళకు గిరిజన సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ సత్యనారాయణ కనిగిరి, తూము, కాపులతో చుట్ట రికాలు కూడా కలుపుకున్నాడు. ఈయన అంటించిన గిరిజనత్వంతో సర్టి ఫికెట్ పొందినవారు. పొందనివారి మధ్య ఒకే కుటుంబాలలోనే కౌరవ పాండవులలాగా కలహాలు పెట్టి దహిస్తుంది.

గంగవరం మండలంలో, లక్కొండ, దోనెలపల్లి, గొరగుమ్మి, భజనపల్లి గ్రామాల్లో వందలాది ఎకరాలకు గిరిజనేతరులకు పట్టాలున్నాయి. అయితే ఏదో విధంగా పొలాలు సంపాదించి పట్టాలు తెచ్చుకోలేనివాళ్లు అక్కడక్కడ ఉమ్మెత్తవంటి గ్రామాలలో ఉన్నారు.

1987 వరకు అడ్డతీగల తాలూకా పెద్దాపురం ఆర్డీవో కింద, రంప చోడవరం తాలూకా రాజమండ్రి సబ్‌కలెక్టరు క్రింద ఉండేవి. 1987 లో ఈ రెండు తాలూకాలలోని ఏజెన్సీని ఒకే రెవిన్యూ డివిజన్ చేసి సబ్

క్టరును ప్రభుత్వం నియమించింది. ఈ సబ్‌కలెక్టరు కొంతకాలం స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా (భూముల వివాదాలు) అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆయన బంగళాలలో కూర్చొని తగవులు విచారించడం మానేసి, గ్రామాలకు వెళ్ళి చెట్టుకింద కూర్చొని ప్రజలమధ్యే విచారణచేసి భూములప్పగించే వారు. స్వచ్ఛంద సంస్థల సాయం తీసుకొని వాస్తవాలు తెలుసుకొనేవారు. ఇదివరకు గిరిజనేతరుడికి అనుకూలంగా ఇచ్చిన తీర్పులను కూడా కొత్త వాస్తవాలు ఆధారంగా పునర్విచారణ చేసి గిరిజనులకు భూములప్పగించారు. కాని ఈ అప్పగింత మూడునాళ్ళ ముచ్చటే అయింది.

గిరిజనేతరులు ఈ ప్రయత్నాలకు కోర్టుద్వారా అడుగడుగునా అడ్డు పడుతున్నారు. శాంతి భద్రతలకు భంగం కలుగుతుంది అని, ప్లీడర్లకు సౌకర్యంగాలేదని వారు కోర్టు గ్రామాలలో జరుగకుండా ఉత్తర్వులు తెస్తున్నారు. అసలు గిరిజనేతరుడికి ఉన్న ఆధారాలేమిటో తెలుసుకుందామని విచారణ ప్రారంభించడానికి నోటీసు ఇస్తే చాలు, హైకోర్టు స్టే మంజూరు చేస్తుంది. తీర్పుచెప్పి పొలం అప్పగించిన సందర్భంలో కూడా తీర్పులను హైకోర్టు సస్పెండు చేస్తోంది.

## సెటిల్మెంట్ పట్టాల రద్దు ఎప్పటికి

హైకోర్టుల పరిస్థితిని ఎదుర్కోవడానికి సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ "సలహా" అనే స్వచ్ఛంద సంస్థద్వారా ప్రత్యేకంగా న్యాయవాదులను ఏర్పాటుచేసింది. భూముల అప్పగింతలో ఇంత విప్లవాత్మక విధానాలు అవలంభించిన అధికార్లు, సెటిల్మెంటు పట్టాలు రద్దు ప్రయత్నాలు చాలా ఆలస్యంగా ప్రారంభించారు. సెటిల్మెంటు పట్టా ఖాయమని, సెటిల్మెంటు పట్టా ఇవ్వడం తప్పు అని చెప్పడానికి ఆధారాలుంచి, సెటిల్మెంటు అధికారుల ముందు ఆ దాఖలాతో అప్పీలుచేసి ఆ పట్టాలు రద్దుచేయించకుండా

రైతులను తొలగించవద్దు అని 1933 లోనే హైకోర్టు తీర్పు చెప్పింది. సెటిల్మెంటు పట్టాలు రద్దు చేయడానికి చాలాకాలం పడుతుందని, తక్షణ న్యాయం గిరిజనుడికి జరగాలని అధికారులు పట్టాదారులను తొలగించడం సాగిస్తుంటే, హైకోర్టు, సెటిల్మెంటు పట్టాదారుల జోలికి వెళితే కోర్టు ధిక్కార నేరంకింద విచారణ జరపవలసివస్తుందని హెచ్చరించేవరకు అధి కారులు సెటిల్మెంటు పట్టాల రద్దుకు కావలసిన సమాచారం సేకరించడం ప్రారంభించలేదు. ఇంతలో ఆ అధికారి బదిలీ: కొత్తవారికి కథ మళ్ళీ మొదటినుండి అర్థంకావాలి. ఉన్నత అధికారుల మీద ఆధారపడిన ఈ కార్యక్రమాలు సాధారణంగా వారు మారినప్పుడు ఆగిపోతాయి. స్వచ్ఛంద సంస్థలు ఈపనిలో చాలా శ్రద్ధ వహిస్తున్నప్పటికీ ఇంత సమాచారం పోగు చేయడం వారికి కష్టం. రాజకీయ నాయకులకు, క్రిందిస్థాయి ఉద్యోగులకు ప్రజల తలుపుతట్టి ఇలా న్యాయాన్ని అందించడం, న్యాయంకోసం జరిగే కృషిలో తమదగ్గర ఉన్న సమాచారాన్ని అవసరమైన వారికి అందించడం ఇష్టం ఉండదు.

ఈ భూముల తగవులు మోసాలు నిరూపించడానికి చాలా ముఖ్య మైన రికార్డులు అందుబాటులో లేవు. ముఠాలు రద్దుచేస్తూ- అంతవరకు ముఠా భూములలో ఉన్న హక్కుభుక్తాలను నమోదు చేసిన ముఠా ఎబాలి షన్ రిపోర్టు కాపీకోసం డైరెక్టరు గిరిజన సంక్షేమంవారు స్వయంగా ప్రయ త్నించినా సెటిల్మెంటు ఆఫీసులలో దొరకలేదు. అలాగే ఏజెన్సీ నివాసం, వ్యవసాయంలేని అనేకమంది పట్టాలు పొందారు. వారు ఆ గ్రామాల్లో ఉండ లేదు అని నిరూపించడానికి వోటర్ల లిస్టు ఒక ఆధారం. 1960—70 మధ్య ఓటర్ల లిస్టు జిల్లా కలెక్టరేటులో లేవు. స్టేట్ ఆర్కైవ్స్ వారుకూడా మా వద్ద లేవంటున్నారు. చాలా సెటిల్మెంటు పట్టాల నంబర్లు, కేసునంబర్లు తెలియవు. ఇవన్నీ తెలియపర్చక పోతే వాటి కాపీలు ఇవ్వరు. ఈ కాపీలే

కాదు. వీటిమీద ఇచ్చిన తీర్పులుకూడా కావాలి. ఇంత గ్రంథం నడిస్తే కాని పట్టాలపై పోరాటానికి దారి దొరకదు.

ఈ పట్టాలరద్దు సులభతరం చేయడానికి- వాస్తవాలు, రికార్డులు, జిల్లా కలెక్టర్లకు ఎక్కువ తెలిసే అవకాశం ఉంది కాబట్టి సెటిల్‌మెంటు పట్టాలను రద్దుచేసే, డైరెక్టరు సెటిల్‌మెంటు అధికారాలను జిల్లా కలెక్టరుకు దాఖలు పరచడం సబబు అని గిరిజన సంక్షేమ అధికారులు ప్రతిపాదించారు. దీన్ని గిరిజన శాసనసభ్యులు ఆమోదిస్తూ తీర్మానించారు. భూమి తగవు లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చి హైకోర్టు పరిధి నుండి తప్పించాలని తీర్మానము. ఈ తీర్మానాన్ని ప్రభుత్వ ఉత్తర్వుగా జారీచేయడం పక్కనబెట్టి - మన ముఖ్యమంత్రిగారు- 1/70 రద్దు, గిరి జన ప్రాంతాలకు గిరిజనేతర ప్రాంతాలకు కొత్త సరిహద్దులు గీయడం ప్రతిపాదనలను వెనకేసుకొస్తున్నారు. వెనుకటి ప్రభుత్వాల హయాంలో అక్రమంగా పట్టాలు సంపాదించిన భూ బకాసురులకు - దాన విక్రయాది సర్వాధికారాలు కట్టబెట్టా లనుకుంటోంది ఈనాటి ప్రభుత్వం.

ఆనాటి కాంగ్రెసు - ఈనాటి తెలుగుదేశం బద్ధశత్రువులు. కాని ప్రజల ఆస్తులను హరించేవాళ్ళకు ఒకళ్ళు అండదండలిస్తే మరొక పార్టీ వాళ్ళు సొమ్ముచేసుకోడానికి చట్టాలు మారుస్తున్నారు. బీదల ఆస్తులను హరించడంలో ఇద్దరూ అన్నదమ్ములే అనేదానికి గిరిజన ప్రాంతంభూముల వివాదము చక్కని ఉదాహరణ.

తూర్పుగోదావరి గిరిజన ప్రాంతంలో ప్రతి మండలంలో సగభాగం పైగా రిజర్వు అడవి. మిగిలినదాంట్లో 20 శాతం భూమి ప్రభుత్వ లెక్కల ప్రకారము గిరిజనేతరుల అధీనంలో ఉంది. మిగిలిన భూమి గిరిజన జనా భాకు చాలదు. అయితే నక్సలైట్ల ప్రోత్సాహంతోను, స్వయంగా గిరిజనులు భూములు ఆక్రమించుకొన్న సందర్భాలు కూడా లేకపోలేదు. ఇవే దారి

దీపాలు. 1969 లో తరిమెల నాగిరెడ్డి గ్రూప్ ఆధ్వర్యంలో కొండమొదలులో గిరిజనేతరుల భూమిని గిరిజనులు ఆక్రమించుకున్న సంఘటన చారిత్రాత్మకమైనది. ఆ తరువాత ఒక దశాబ్దం పాటు జరిగిన ఘర్షణలలో పోలీసు కాల్పులలో ఐదుగురు గిరిజనులు మరణించారు. అయినా గిరిజనులు పొలంనుండి తప్పుకోలేదు.

అడ్డతీగల మండలంలో, నాయుడుపాకలులో ఒక చెరువు కింద పొలాన్ని చేసుకోడానికి ప్రయత్నించిన గిరిజనులలో ఒకరిని 1976 లో భూస్వాములు చంపేశారు పౌరహక్కుల సంఘాలు పర్యటించాయి. అన్యాయాన్ని బట్టబయలు చేశాయి.. కాని తరువాత వరుసగా అరుగటి ప్రకాశరావు, అనంత చక్రరావు వంటి భూస్వాములను రాడికల్స్ హత్యచేస్తూ వచ్చారు. కాని గిరిజనులు పోలీసుల దమనకాండకు భయపడుతున్నారు. జడ్డంగిలో ముఠాదారు పొలాలు 85–84 లలో ఆక్రమించిన వారందరిని తీవ్రంగా హింసించి జైళ్ళో పెట్టేశారు. పైగా పోలీసు అవుట్‌పోస్టు ఒకటి పెట్టించి రోజూ తన్నిస్తుంటే ప్రజలు భీతావహులై ఉన్నారు. భూస్వాములు కూడా నక్సలైట్లకు భయపడుతున్నారు. కాని భూములు మాత్రం వదలి పెట్టలేదు. పెద ఉలెంపాడులో గిరిజన స్త్రీని ఉంచుకొని పట్టాలు సంపాదించిన రైతు కుప్పలు పోయిన సంవత్సరం తీవ్రవాదులు కాల్చేశారు. ఆ రైతు భయపడి అడ్డతీగలకు మకాం మార్చాడు. కాని రైతులు పోలీసులకు జడిసి భూముల్లోనికి దిగడం లేదు. అనంత చక్రరావు అంతమైనప్పటికీ పొలాల్లోకి ఏ గిరిజనుడు దిగే ధైర్యం చేయడంలేదు. రాడికల్స్ ప్రోత్సాహంతో పొలంలోకి దిగారని, పోలీసులు తంతారని — గిరిజనుల భయం.

చిన్నాలగండి ఇనాం — లోతుపాలెం మిగులు భూములు — నెల్లిపూడి ముఖాసా రంపచోడవరం భూస్వాముల పొలాలు చాలా వరకు

ప్రజల ఆక్రమణలోనే ఉన్నాయి భూములు ఆక్రమించడంలో గిరిజన రైతులుకూడా కొత్త మార్గాలు తొక్కుతున్నాడు.

తాటవొమ్మంగి మండలంలో చికిలింత గ్రామంలో కొందరు వాల్మీకులు ఎప్పుడో పొలాలు ఒక గిరిజనేతరుడికమ్మారు. అతనికి పట్టాకూడా వచ్చింది. ఆ అసామి పొలాన్ని తెలికుల వాళ్ళకు కౌలుకిచ్చుకొని సామర్లకోట తన మకాం మార్చుకున్నారు. కొంతకాలానికి ఆ కౌలేదో తామే ఇచ్చుకుంటామని వాల్మీకులు పొలంలో జొరబడి తామే చేసుకుంటున్నారు. ఇది చాలా చక్కని ఉదాహరణ. గిరిజనుల పొలాలుకాని, గిరిజనేతరుల పొలాలుకాని, గిరిజనేతరులు కౌలుకు తీసుకోకుండా చట్టం తీసుకొస్తే బాగుంటుంది. ఉన్న చట్టాలు ఊడిపోయే రోజులు ఇవి. కాబట్టి ప్రజలే సంఘటితమై, వలసపోయిన అసాముల పొలాలు కౌలుకు తీసుకుని కౌలుదారులుగా రికార్డులలో నమోదు చేయించడం కౌలుదారీ హక్కులు పొందడం మంచి పద్ధతి.

పట్టాలు పొందడం, పట్టాలు రద్దు చేయించడం ఈ తతంగాలలో గిరిజనులెప్పుడు భాగస్వాములుకారు. ఏ గిరిజనేతరుడో వారిని చేయపట్టుకుని నడిపించవలసిందే. ఈ సమస్యను అర్థం చేసుకునే శక్తి వారి నాయకత్వానికి కూడా లేదు. ఏ కొద్ది మంది చదువుకున్నప్పటికీ, వాళ్ళకు ఉద్యోగాలు వస్తున్నాయి, వెళ్ళిపోతున్నారు. ఏజన్సీలో రెవిన్యూ శాఖ అవతరించినప్పటినుండి గిరిజనేతరులు దాన్ని తమ స్వప్రయోజనాలకు, అనుకూలంగా ఎలా పడితే అలా తిప్పారు. ఈ నిస్సహాయ పరిస్థితిలో — ప్రభుత్వం పనిచేసే తీరుపట్ల ఏ మాత్రం అవగాహనే లేని అమాయకులకు చట్టాలు — కోర్టులు — పట్టా రద్దు అవకాశాలు గూర్చి వర్ణించడం వృథా అని విప్లవ వర్గాల వారు అంటారు. అంతేకాక వర్గ దృక్పథంతో కూడా వారు సమస్య

లను విశ్లేషిస్తారు. చట్టాలు గిరిజన, గిరిజనేతర దృష్టితో అమలుజరుగు తాయి.

కాని రంప, రామరాజు పితూరీలనాటి విప్లవోద్రేకం ప్రజలలో చచ్చిపోలేదు. కాని "ప్రజలు భయపడుతున్నారు. అధికార దర్పానికి తలలు వంచుతున్నారు. ఎదిరించి ప్రశ్నించలేక పోతున్నారు. కాబట్టి ఇది ప్రజలలో నక్సలైట్లపట్ల — విప్లవం పట్ల సానుభూతి లేకపోవడం కాదు. రాజకీయాలకు సంబంధించిన సమస్యలపట్ల చర్చించడానికి సైతం భయపడు తున్నారు. తమను జీవితాంతం పోలీసులు ప్రభుత్వం నిర్బంధిస్తుందనే భయంతో వాళ్ళు ఈ పనిచేయడంలేదు?" (శ్రీ కన్నభిరాన్. నేటి రాజ కీయం పక్షపత్రిక).

రంపచోడవరం తాలూకాలో పైలా వాసుదేవరావు వర్గం పట్టు సంపా దించగా, అడ్డతీగల తాలూకాలో రాడికల్స్ స్థానం సంపాదించారు. గిరిజను లలో ఏ మాత్రం చొరవ, చైతన్యం ఉన్నా అణిచిపారేసేందుకు జడ్డగి, లోదొడ్డి, వంచంగి, కోట, దుచ్చెర్తి, జంగాలతోట, దారగడ్డలలో 1970 లలోనే స్పెషల్ పోలీసు అవుట్‌పోస్టులు పెట్టారు. ఈ అవుట్‌పోస్టులు మొగుడు పెళ్ళాం తగాదాల్లోకూడా కల్పించుకొని ఇక్కడి నాయకుల ఒర వడిలోనే "కళాపోషణ" చేస్తూండేవారు. ప్రజలు ఏమైనా అడిగితే అణిచి పారేసేవారు. పౌరహక్కుల సంఘం నాయకుడు బాలగోపాల్ మాటలలో చెప్పాలంటే:

"The number of houses burnt down, the number of people tortured, and the number of women raped by the police station limits of Addateegala and Rampa-chodavaram has no adequate count. It is an educative commentary on nation's history that the names of the police Station and outposts, that occur in this tale of

horror — Addateegala, Rampachodavaram, Mampa, Jeddangi and Gudem, Krishnadevipeta and Chintapalli in the neighbouring Visakhapatnam agency are precisely the same that recur again and again in the remembered tales of attack and seizure of police weapons by the roving bands of Alluri Seeta Rama Raju and militants more than 65 Years ago. We have not progressed much in many matters''. (Economic Political Weekly: May, 27, 1989).

పితూరీలు జరిపిన ఒకనాటి కంటె ఈనాడు ఎక్కువగా గిరిజనుడు-బయటివారిమీద ఆధారపడ్డాడు. ఆనాడు అడవిలో తాగినంతకల్లు. తిన్నంత తిండి దొరికేది. ఈనాడు పల్లపువారి సారా వ్యాపారం ఏజెన్సీలో తాండవిస్తున్నది. గిరిజనులచేతనే అమ్మిస్తున్నారు. అప్పుచేసి ఆహార పదార్థాలు కొనుక్కోవాలి. గిరిజనేతరుడినుండి భూమి అప్పగిస్తే- మళ్ళీ వాడిదగ్గరే అప్పుచేసి లేదా వాడికే కౌలుకిచ్చి చేయించుకోవాలి. వైట్‌బర్లీ పుగాకు, మిర్చివంటి వ్యాపార పంటలు మన్యంలో పెరిగాయి. అవి తను చేయలేక కౌలుకిచ్చుకుంటున్నాడు. తమ స్త్రీలు గిరిజనేతరులతో పోతుంటే ఏమి చేయలేకపోతున్నారు. అంతేకాక ఇంతకాలం గిరిజన స్త్రీలను ఉంచుకొన్న గిరిజనేతరులు- ఇప్పుడు కట్నాలు బాధ అంతగా ఉండదని ఉద్యోగస్తులైన గిరిజన యువకులకు తమ పిల్లలను ఇస్తున్నారు. తమ పెట్టుబడితో ఈ చుట్టరికంద్వారా ఏజెన్సీ వ్యాపారాలు స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు.

వంద యేళ్ళుగా భూస్వాముల దోపిడీని, పోలీసుల దమనకాండను అనుభవిస్తున్నప్పటికీ గిరిజనులు అవకాశము ఉన్నప్పుడల్లా ఎదురు తిరగడం మానలేదు. ఈ భూమి నాది, నా తండ్రులు పోగొట్టుకున్నారు అనే భావం గిరిజనుడిలో చావలేదు. ప్రభుత్వం కూడా తన ధోరణిని మానుకోలేదు. ఒక్క కోటి రూపాయల ఖర్చులతో మామూలు ప్రాంతాలకు రోడ్లు

వేయడానికి పోలీసుల వలహా మేరకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది. ఏమాత్రం అలికి డయినా అణచివేయాలని భావిస్తున్నది. గిరిజనులలో అసంతృప్తి రగులుతున్నంత కాలం ఈ పోరాటాన్ని అనేక విధాలుగా సాగించడమే ముందున్న దారి.

1. సెటిల్మెంట్ పట్టాలను రద్దుచేసే డైరక్టర్ ఆఫ్ సెటిల్మెంట్ అధికారాలను జిల్లా కలెక్టర్‌కు తక్షణమే అప్పగించాలి.

2. భూ బదలాయింపు విరోధ చట్టాన్ని రాజ్యాంగంలోని తొమ్మి దవ అధికరణంలో చేర్చాలి.

ఇది ఎన్నికల సమయం. ప్రజలచుట్టూ నాయకులు తిరిగే సమయం ప్రజలు నాయకుల్ని పై కోరికలు తీర్చాలని నిలదీసి అడగాలి.

70 చట్టం ~~రద్దుకు~~ ఉపసంహరణకు ఎందుకు మద్దతు పలకరని ప్రశ్నించాలి.

— 0 —

# తరా॥ గో॥ ఏజెన్సీలో మొత్తం భూ కమతాలు

| | వ్యక్తుల సంఖ్య | విస్తీర్ణం హెక్టార్లలో |
|---|---|---|
| 1. పట్టాలు లేకుండా సాగుచేసుకుంటున్న | | |
| గిరిజనులు (ఎక్కువగా బంజరు) | 6,393 | 9.110-67-0 |
| గిరిజనేతరులు (ఎక్కువగా పల్లం) | 2,278 | 3.225-16-5 |
| 2. కేటాయించి ప్రభుత్వ భూములు | | |
| గిరిజనులు | 5,030 | 8.370-31-5 |
| గిరిజనేతరులు | 549 | 1,047-05-0 |
| 3. సెటిల్‌మెంట్‌వారు 2/69, 2/70 ప్రకారం పట్టాలిచ్చిన భూములు | | |
| గిరిజనులు | 16.972 | 34,415-08-0 |
| గిరిజనేతరులు | 581 | 2,711-95-0 |
| 4. 1969 కి ముందు సెటిల్‌మెంట్ పట్టాలు | | |
| గిరిజనులు | 6,442 | 13,741-35-5 |
| గిరిజనేతరులు | 3,151 | 9,895-34-5 |
| 5. పంపకానికి లభ్యమయ్యే బంజరుభూములు | | 2,537-34-5 |
| 6. మొత్తం సాగుయోగ్యమైన భూమి | | 85,043-41-5 |
| 7. భూమిలేని గిరిజనులు | 2.976 | |

ఆధారం :- 1987లో కేంద్రప్రభుత్వ బృందం రాక సందర్భంగా ప్రదర్శించిన గణాంక వివరాలు.

* 1969 కి ముందు కేవలం 9805 హెక్టార్లు మాత్రమే గిరిజనేతరులకింద ఉండగా సర్వే. సెటిల్‌మెంట్ (2/69, 2/70 ప్రకారం) జరిగిన తరువాత హఠాత్తుగా వారికింద భూమి 16789 హెక్టార్లకు పెరిగింది.

## తూ॥ గో॥ జిల్లా ఏజెన్సీలో గిరిజనేతరుల కమతాలు

| | వ్యక్తులసంఖ్య | హెక్టార్లు |
|---|---|---|
| 1. గిరిజనేతరులు పట్టాఉండి సాగుచేసుకుంటున్న భూమి | 4,951 | 11,285-14-5 |
| 2. గిరిజనేతరులకు పట్టాలుండి, సాగు చేయని భూమి | 165 | 925-68-0 |
| 3. దట్టమైన అడవిలో గిరిజనేతరులకిచ్చిన పట్టాలు | 984 | 1,735-65-0 |
| 4. గిరిజనుల పట్టాభూములలో గిరిజనేతరుల సాగు | 519 | 1,112-60-5 |
| 5. గిరిజనేతరుల కిచ్చిన పట్టాభూములలో గిరిజనుల సాగు | 162 | 513-09-0 |
| మొత్తం గిరిజనేతరుల కమతాలు | 6,781 | 15,572-17-0 |

మొత్తం సాగుభూమిలో గిరిజనేతరుల క్రింద ఉన్న భూమి- 19.7%

**ఆధారం :-** 1987 లో కేంద్రప్రభుత్వ బృందం రాక సందర్భంగా ప్రదర్శించిన గణాంక వివరాలు.